


అడవి దివిటి హనుమంతుకు అరుణాంజలి


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 29 డిసెంబరు , 2025 | పేజీలు : 06


# చదివితేనే అభివృద్ధి సాధ్యం

## బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలి: మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**ప్రజాపక్షం/మాడుగులపల్లి** : బాలికలు కష్టపడి చదివి ఉన్నత స్థానంలో నిలవాలని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడి వెంకటరెడ్డి అన్నారు. చదివితేనే అభివృద్ధి సాధ్యమని ఆయన చెప్పారు.ఆదివారం మంత్రి మాడుగులపల్లి మండల కేంద్రంలో సుమారు 6 కోట్ల 74 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ పాఠశాల, కళాశాల భవనాలను ప్రారంభించారు. అంతే కాక 64 లక్షల 50 వేల రూపాయలతో నిర్మించనున్న ప్రహరికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచే సిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ అమ్మాయిలు పట్టు పట్టి చదివి పైకి రావాలని, మాడుగుల పల్లి కేజీబీవీ నుండి గతంలో మంచి ర్యాంకు సాధించిన విద్యార్థినిని విశాఖపట్నం కు ఫ్లైట్ ద్వారా పంపించడం జరిగిందని, ఈ సంవత్సరం ఎంసెట్లో మంచి ర్యాంకు తెచ్చుకున్న వారి చదువు ఖర్చులన్ని తానే భరిస్తానని మంత్రి తెలిపారు. మాడుగుల పల్లి కె జి బి వి పాఠశాల అభివృద్ధికి ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా అవసరమయ్యే సహకారాన్ని అందిస్తాన న్నారు .అందువల్ల అమ్మాయిలు బాగా కష్టపడి చదువుకో వాలని, అబ్దుల్ కలాం చెప్పినట్లు మంచి కలలు కనడమే కాకుండా, వాటిని సాధించుకోవాలన్నారు.మాడుగుల పల్లి మండల కేంద్రంలో 14 కోట్ల రూపాయలతో తహసిల్దార్, ఎంఈఓ, పోలీస్ స్టేషన్ భవనాల నిర్మాణ పనులు త్వర



లోనే ప్రారంభం కానున్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ గత సంవత్సరం బాగా చదివి మంచి జిపిఎ తెచ్చుకున్న విద్యార్థులను ఫ్లైట్ ద్వారా విశాఖ పట్నం పంపించామని, ఈ సంవత్సరం స్థలంతో నిమిత్తం లేకుండా దేశంలో ఎక్కడికైనా పంపిస్తామని, అందువల్ల కష్టపడి చదవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్,మాడుగులపల్లి సర్పంచ్ నరేష్, మిర్యాల గూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, ఇన్చార్జి డిఆర్ఓ వై .అశోక్ రెడ్డి, డీఈవో బిక్షపతి, స్థానిక తహసిల్దార్, ఎంపీడీవో,ఎం ఈ ఓ, ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

### రోడ్డు,బ్రిడ్జిని పూర్తి చేయాలని వినతి

మాడ్గులపల్లి నుండి మామిడాల స్టేజి వరకు డబుల్ రోడ్డును, ఆగామోత్కూర్ పాలేరు వాగుపై బ్రిడ్జిని పూర్తి చేయాలని రాష్ట్ర రోడ్లు,భవనాల శాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డబుల్ రోడ్డు పూర్తి చేయకపోవడం వల్ల ప్రజలు రాకపోకలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.అదేవిధంగా ఆగామోత్కూర్ గ్రామ పాలేరు వాగుపైన నిర్మాణం చివరి దశలో ఉన్న బ్రిడ్జిని పూర్తి చేయకపోవడం వలన వర్షాకాలం రోడ్డు దాటేందుకు రైతులు,గీత కార్మికులు,విద్యార్థులు,మహిళలు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.కావున రోడ్డు,బ్రిడ్జిని పూర్తి చేయాలని కోరారు.వినతి పత్రం అందజేసిన వారిని సిపిఎం మండల కమిటీ సభ్యులు పతాని శ్రీను,శాఖా కార్యదర్శి బంటు నాగరాజు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి మంత్రి కోమటిరెడ్డి ఆర్థిక సహాయం

మండల కేంద్రానికి చెందిన కొండ నాగరాజు (బన్నీ) శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర రోడ్డు భవనాల,సినిమా ఫోటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మృతుడు నాగరాజు ఇంటికి వెళ్లి అతని భార్య పిల్లల్ని ఓదార్చి ధైర్యం చెప్పారు.భవిష్యత్తులో మీ పిల్లలకు ఎలాంటి సహాయం కావాలన్నా తను చేస్తాను అధైర్యపడవద్దు అని ధైర్యం చెప్పి కొండ రేణుకకు రూ.2 లక్ష అర్థిక సహాయం చేశారు.ఎప్పుడైనా ఏ సహాయం కావాలన్నా స్థానిక నాయకులు చెబితే వెంటనే స్పందిస్తారని అభయం ఇచ్చారు.



## హమాలీల ఆధిపత్యం ఇక చెల్లదు

### వారిలో 50శాతం నకిలీ కార్డుదారులే

### త్వరలో మంత్రి ఉత్తమ్, ఎక్సైజ్, లేబర్ కమిషనర్లను కలిసేందుకు నిర్ణయం



**ప్రజాపక్షం/కోదాడ:** నల్లగొండ ఎక్సైజ్ డిపోలో మద్యం కాటన్ లోడింగ్‌లో ఇతర జిల్లాలలో ఎక్కడ లేనట్లుగా రేట్లు పెంచేందుకు నిర్ణయం తీసుకొని జనవరి 5వ తేదీ వరకు తేల్చాలని అల్టీమేట్ ఇవ్వడం దారుణమని, ఇక వారి ఆధిపత్యం చెల్లదని నల్లగొండ ఎక్సైజ్ డిపో పరిధి వైన్ షాపుల యాజమాన్యాల సంఘం అధ్యక్షులు చేర్యాల వెంకటచారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఆదివారం కోదాడ పట్టణ పరిధిలోని సీతారామ ఫంక్షన్ హాల్‌లో సదరు యాజమా నులతో కలిసి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మా ట్లాడారు. డిపోలో లోడింగ్ చేస్తే హమాలీలలో ని 156 మందిలో సగం మందికి పైగా నకిలి కార్డుదారులేనని స్పష్టం చేశారు. ఈ అం శంలో ఎక్సైజ్ అధికారులు నిజ నిర్ధారణ చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హైద్రాబాద్ రంగారెడ్డి, మేడ్చల్ వరంగల్ జిల్లాలో కాటన్‌కు ఆరు రూపాయలు ఉండగా, ఇక్కడ 9రూపాయల 50 పైసలు ఇస్తున్నామని, ఇక అంతకంటే పెంచాలని అల్టిమెట్ ఇవ్వడం శోచనీయమన్నారు. హమాలీ కార్డురేట్ 50 లక్షల పలుకుతుంటే పరిస్థితి ఎలా ఉందో అర్ధమవుతుందన్నారు. ఎక్సైజ్ అధికారులు సమగ్ర విచారణ చేయాలన్నారు. దీంతో పాటు రేట్లు పెంచకపో వడంతో పనిగట్టుకుని డ్యామేజ్ చేస్తున్నారని ఆరోపించారు. వారి ఆగడాలను నిరసిస్తూ ఐదవ తేదీన డిపో ఎదుట అమి తూమీ తేల్చు కునేందుకు 500 మంది యాజమానులతో ఆందోళన చేసేందుకు సిద్దంగా ఉన్నామన్నారు. తమ పరిస్థితి పేరు గొప్ప, ఊరు దిబ్బ అన్న చందంగా ఉందని, ఈ వ్యాపారాన్ని వృత్తిగా మార్చుకోవడం వల్ల లక్షలాది రూపాయలు వెచ్చించి వైన్ షాపులు నడుపుతున్నప్పటికీ ఫలితం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రవాణ ఖర్చులు పెరుగుతు న్నందున నల్లగొండ డిపోను సూర్యాపేటకు మార్చాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. తమ సమస్యలపై త్వరలో జిల్లా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎక్సైజ్ లేబర్ కమిషనర్లను కలిసి తమ గోడును వినిపించి పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కోరుతామని ఆయన పేర్కొన్నారు. వారం రోజులు షాపులు మూసివేసైనా హమా లీల అధిపత్యానికి తల వొగ్గేదేలేదని చావో రేవో తేల్చుకుం టామని అన్నారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు సత్య నారాయణ రెడ్డి, వెంకటరెడ్డి, రుక్మారావు, విటల్‌రెడ్డి, కందిబండ సత్యనారా యణ, వైన్‌షాపుల యాజమానులు పాల్గొన్నారు.

## పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

### కాంగ్రెస్‌లో చేరిన సర్పంచ్ రమేష్‌ను సన్మానించిన ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి



**ప్రజాపక్షం/బీబీనగర్** : కాంగ్రెస్ చేసే అభివృద్ధికి ఆకర్షితులై నూతనంగా ఎన్నికైన రాయరావు పేట గ్రామ సర్పంచ్ బుర్ర రమేష్ కాంగ్రెస్ పార్టీలో చేరడం అభినందనీయమని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నివాస గృహంలో సర్పంచ్, ఉప సర్పంచ్‌తో పాటు వార్డ్ మెంబర్లు కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత గ్రామ సర్పంచులపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగాల్ రెడ్డి, జిల్లా నాయకులు ఫోటోల శ్యామ్ గౌడ్, మెట్టు శ్రీనివాస్ రెడ్డి, గడ్డం బాల్‌రెడ్డి, కొమ్మిడి సుభాష్ రెడ్డి, జమిలాపేట సర్పంచ్ బండారు మహేందర్, ఎరుకల పాండురంగం గౌడ్, మన్నే బాలరాజు, మెట్టు మోహన్ రెడ్డి, మన్నె రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.



## ఉచిత కంటి వైద్య పరీక్షలు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని డాక్టర్స్ కాలనీలోగల అన్నపూర్ణ కంటి ఆసుపత్రిలో డాక్టర్ ఆళ్ల రామశేషయ్య ఆదివారం రోగులకు ఉచిత వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణి చేశారు. తన కుమారుడు అజయ్‌కుమార్ వర్ధంతి సందర్భంగా రెండు రోజుల పాటు ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఆదివారం పేదలకు ఉచితంగా కంటి పరీక్షలు చేసి అనంతరం వారికి దుప్పట్లు, ప్లేట్లు, గ్లాసులు అందించారు. కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది హనుమంతరావు, భాస్కర్, రవి తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** పట్టణంలోని ఈదులగూడలో గల కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 1984 నుంచి 2019వరకు కామర్స్ విభాగంలో చదివిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. సమ్మేళనంలో వందలాది మంది పూర్వ విద్యార్థులు హాజరయ్యారు. ఇతర ప్రాంతాల్లో స్థిరపడిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు కళాశాలలో గడిపిన తీపి గుర్తులను నెమరు వేసుకున్నారు. కష్ట, సుఖాలను స్నేహితులతో పంచుకున్నారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## బైక్‌ను టిప్పర్ ఢీకొని వ్యక్తి మృతి

**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో ఆదివారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బైక్‌పై వెళ్తున్న బాణావత్ గాంధీ అనే వ్యక్తిని వేగంగా వస్తున్న టిప్పర్ ఢీకొనడంతో ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాదం జరిగిన వెంటనే స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు వివరాలు సేకరించి, కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్‌నగర్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతుడి కుటుంబానికి తగిన న్యాయం చేయాలని బంధువులు, గ్రామస్తులు ఆందోళన చేపట్టారు.

## క్రిస్మస్ వేడుకలు...

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన క్రిస్మస్ వేడుకలు భువనగిరి పట్టణంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఆవేస్ చిస్తీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకల కోసం నిధులు కేటాయించి వేడుకలు జరపడం గొప్ప విషయం అన్నారు. క్రైస్తవులకు విందు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీఓ కృష్ణ రెడ్డి, తహసీల్దారు అంజి రెడ్డి, భువనగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో అన్ని గ్రామాలలో ఉన్న క్రైస్తవులు పాల్గొన్నారు.



## గ్రామాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు అభినందనీయులు



**ప్రజాపక్షం/మునగాల:** చేయి చేయి కలిపి గ్రామాలను పరిశుభ్రం చేస్తున్న విద్యార్థులు అభినందనీయులని తెలంగాణ రాష్ట్ర పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు, కెఆర్ఆర్ కళాశాల పూర్వ విద్యార్థి గోపి రెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని నర్సింహాపురం గ్రామంలో కెఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఎన్ఎస్ఎస్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరుగుతున్న శీతకాలం ప్రత్యేక శిబిరంలో పాల్గొన్నారు. విద్యార్థుల సమావేశానికి గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఈ సందర్భంగా గోపిరెడ్డి మాట్లాడుతూ సమాజ సేవ ఉన్నతమైనదని, సేవ ద్వారా ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవచ్చని, చదువుతూ పట్టణాల నుండి గ్రామాలకు విద్యార్థులు తరలివచ్చి జాతీయ సేవా పథకం ద్వారా శ్రమదానం చేయడం అభినందనీయమన్నారు. సూర్యాపేట జిల్లా పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు రామచందర్ గౌడ్ మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మస్థైర్యాన్ని, మానవీయ విలువలను, స్నేహ సంబంధాలను, విజ్ఞానాన్ని పెంచుకోవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సబ్ ఇన్స్‌పెక్టర్ గాలి శ్రీనివాస్, గ్రామ ఉప సర్పంచ్ రెడ్డెబోయిన ప్రశాంత్, వార్డు సభ్యులు అజీజ్‌మియా, అశ్విని, నరేష్, కామేశ్వరి, కళ్యాణి, బిక్షం, గ్రామ పెద్దలు లక్ష్మి నారాయణ, లక్ష్మయ్య, శ్రీను, వెంకన్న, వినోద్, అంజయ్య, నాగరాజు పాల్గొన్నారు.

## ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా కొండా సైదులుగౌడ్ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానని గరిడేపల్లి మండల నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు కొండా సైదులుగౌడ్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా కొండా సైదులుగౌడ్, ప్రధాన కార్యదర్శిగా యల్లావుల వెంకటేశ్వర్లు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు మాట్లాడుతూ మండలంలో అర్హులైన విలేకరులందరికి ఇళ్ల స్థలాలను పంపిణీ చేసే విధంగా కృషి చేస్తానని, మండల స్థాయిలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. జర్నలిస్టలకు ఎదురయ్యే సమస్యలను తన దృష్టికి తీసుకవస్తే పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు. తనను అధ్యక్షులుగా ఆరవసారి ఎన్నుకోవడం పట్ల తోటి జర్నలిస్టులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో నైతిక విలువలకు ప్రాధాన్యత నిస్తూ ప్రజల సమస్యలను గుర్తించి వాటిని పరిష్కరించేందుకు స్థానిక జర్నలిస్టులు సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ముచ్చర్ల గోపాలకృష్ణ, మేకపోతుల వెంకటేశ్వర్లు, తాటికొండ లక్ష్మ ణ్, కుక్కడపు గురవయ్య, వల్లపుదాసు జోష్‌గౌడ్(ప్రజాపక్షం), కొలిపాక జగదీష్, ఎల్లావుల వెంకటేష్, సంద్ర శివ, శేఖర్‌గౌడ్, కుర్ర గోపి పాల్గొన్నారు.

## ఎస్ఐ సురేష్‌రెడ్డిని సస్పెండ్ చేసేంత వరకూ ఉద్యమం



**ప్రజాపక్షం/మునగాల:** కర్ల రాజేష్ మృతికి కారకులైన చిలుకూరు ఎస్ఐ సురేష్‌రెడ్డిని, పోలీస్ సిబ్బందిని సస్పెండ్ చేసే వరకు ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఉద్యమం ఆగదని, నిరంతరం కొనసాగుతుందని ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పి రాష్ట్ర నాయకులు, యర్ర వీరస్వామి మాదిగ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరహారదీక్షలు ఐదవ రోజుకు చేరుకుంది. ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనకయ్య మాదిగ అధ్యక్షతన జరిగిన దీక్షకు హాజరై వీరస్వామి మాట్లాడుతూ కర్ల రాజేష్ చనిపోయి నెల రోజులు కావస్తున్న కోదాడ సిఐని సస్పెండ్ చేసి, చిలుకూరు ఎస్ఐని ఎందుకు సస్పెండ్ చేయలేదని, జిల్లా పోలీస్ డిపార్ట్‌మెంట్‌లో ఎందుకు సపోర్టు చేస్తుందని, ఒక్కసారి సమాజానికి తెలియజేయాలని కోరారు. ఎస్ఐపై అట్రాసిటి కేసు చేసి సస్పెండ్ చేసేంత వరకు ఉద్యమం ఆగదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు కొత్తపల్లి అంజయ్యమాదిగ, పాతకొట్ల నాగరాజు, చిర్ర శ్రీనివాస్, గద్దల మోహన్‌కుమార్, మొలుగూరి వెంకటేశ్వర్లు, గుడిపాటి పెద్ద కనకయ్య, లంజపల్లి వెంకటేశ్వర్లు, మునగలేటి శ్రావణ్, లంజపల్లి వినయ్, బాలాజీ లు పాల్గొన్నారు. అనంతరం స్వేరో కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్‌కుమార్ పండ్ల రసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

## ప్రజలు బిఆర్ఎస్ పార్టీని ఆదరిస్తున్నారు



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్ఎస్ పార్టిని ప్రజలు ఆదరిస్తున్నారని మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. ఆదివారం కోదాడ పట్టణ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పాలనకు, ఈనాటి పాలనకు ఉన్న తేడాను ప్రజలు గమనిస్తున్నారని, జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తేట తెల్లమైందని అందుకే అత్యధిక గ్రామ పంచాయతీ స్థానాలను గెలిపించారని అన్నారు. దీనిని ఆదర్శంగా తీసుకుని రాబోయే రోజుల్లో కోదాడ మున్సిపాలిటిలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలందరు ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజల పక్షాన ఉండి పోరాటం చేయాలని, అందుకోసం ప్రతి ఒక్కరు కంకణ బద్దులై పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు షేక్ నయీం, సీనియర్ నాయకులు పయిడిమర్రి సత్యబాబు, మాజీ కౌన్సిలర్లు అల్వాల వెంకట్, కందుల చంద్రశేఖర్, మేధిరి లలిత, మామిడి రామారావు పాల్గొన్నారు.

## కొత్త సంవత్సరం వేడుకల వేళ హద్దులు దాటితే కఠిన చర్యలు



**ప్రజాపక్షం/మునగాల:** కొత్త సంవత్సరం వేడుకల్లో నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని మునగాల ఎస్ఐ ప్రవీణ్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో ప్రజలకు సూచించారు. కొత్త సంవత్సర వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతూ సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. వేడుకలను కుటుంబ సభ్యుల సమేతంగా ఇళ్లలో సంతోషంగా నిర్వహించుకోవాలన్నారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్, రాష్ డ్రైవింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, దాడులు, బెదిరింపులకు పాల్పడవద్దని, రోడ్లపై వెళ్లేవారిని ఇబ్బందికి గురి చేస్తే చర్యలు తీసుకుంటామని, తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను బయటకు పంపించి ఇబ్బందులు పడవద్దని సూచించారు. ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.


## వీరారెడ్డిపల్లి గ్రామకమిటీ అధ్యక్షుడిగా బేతాల కిష్టయ్య



**ప్రజాపక్షం/తుర్కపల్లి :** మండలంలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో కుమ్మర సంఘం మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు దేవరుప్పుల మల్లేష్, మండల ప్రధాన కార్యదర్శి నాగాయపల్లి శివరాములు, ప్రచార కార్యదర్శి కొండల్, సహాయ కార్యదర్శి బేతాల భిక్షపతిల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో వీరారెడ్డిపల్లి గ్రామ కుమ్మరసంఘం కమిటీ అధ్యక్షుడిగా బేతాల కిష్టయ్య ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా కిష్టయ్యకు మండల కమిటీ అధ్యక్షుడు దేవరుప్పుల ఐలయ్య నియామక పత్రం అందచేశారు. గ్రామం కుమ్మర సంఘం కమిటీ గౌరవ అధ్యక్షులుగా బేతాళ భిక్షపతి, గౌరవ సలహాదారులు బేతాళ మల్లేష్(పెద్ద), గ్రామ కుమ్మరసంఘం కమిటీ ఉపాధ్యక్షులుగా బేతాళ గణేష్, బేతాళ కనకయ్య, ప్రధాన కార్యదర్శిగా బేతాళ కృష్ణ(చిన్న) కోశాధికారిగా బేతాళ రవి, సహాయకార్యదర్శులు బేతాల మల్లేష్(చిన్న), రాములు, యూత్ అధ్యక్షులుగా బేతాల భాస్కర్, ప్రధాన కార్యదర్శిగా బేతాల ప్రవీణ్, కోశాధికారిగా బేతాల హరిబాబు, కార్యవర్గ సభ్యులుగా బేతాళ కనకయ్య(చిన్న), భానుప్రసాద్, సాయి గణేష్, హేమంత్, అజయ్, నాగరాజు, భరత్, నరసింహులు తదితరులను ఎన్నుకున్నారు.

## ఎన్నికల ముందు మాటిచ్చారు నేడు నెరవేర్చారు

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** మండలంలోని బోయిన్‌పల్లి గ్రామపంచాయతీ పరిధిలోని చందు తండాలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉండడంతో సర్పంచ్ ఎన్నికల ముందు బోరు మోటర్ తన సొంత నిధులతో పనులు చేపట్టి ప్రజలకు తాగునీటిని అందిస్తానని సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్ సర్పంచ్ ఎన్నికల్లో హామీ ఇచ్చారు. ఇచ్చిన మాట ప్రకారం నేడు కొత్త మోటార్ దింపి తండా ప్రజలకు తాగునీరు అందించారు. ఈ సందర్భంగా తండా ప్రజలు మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం బోరు మోటర్ దింపి తమ తండాకు తాగునీరు అందించినందుకు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య రజిత రమేష్ నాయక్, వరిగంటి బిక్షపతి, దాసు, వాంకుడోత్ శివ్లా, నరేష్, యాదగిరి, గోపి, సాయికుమార్, ప్రవీణ్, గోపి, సాయికుమార్ పాల్గొన్నారు.



# మహాత్మాగాంధీ పేరును బిజెపి తొలిగించే కుట్ర



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం)** : మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల కోసం పని కల్పించే ఉద్దేశ్యంతో 2005 సంవత్సరంలో ఆనాటి ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ప్రవేశ పెట్టడం జరిగిందని, కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ పేరును తొలిగించె కుట్ర చేసి ఆ పథకానికి తూట్లు పొడిచే ప్రయత్నం కేంద్ర ప్రభుత్వం చేస్తుందని అందుకు తమ పార్టీ గ్రామ గ్రామాన నిరసన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. అనంతరం స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ముద్దసాని సిద్ధులు గౌడ్, మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి నరేందర్ గుప్తా, ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల నాయకులు జిల్లాల శేఖర్ రెడ్డి, జన్నాయి కోడె నగేష్, దీగోజు నరసింహ చారి పాల్గొన్నారు.

## చర్చికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/మోతె** : మండలంలోని రాంపురంతండ గ్రామ చర్చికి గ్రామ ఉపసర్పంచ్ ఆంగోతు శైలజ మోహన్ రూ.20వేలు ఆర్థిక సహాయం అందించారు. గ్రామంలో ఉన్న సమస్యలను సర్పంచ్‌తో కలిసి కోదాడ శాసనసభ్యులు నల్లమాద పద్మావతిరెడ్డి, రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడం జరుగుతుందని చెప్పారు.

## ఆర్థిక సాయం అందజేత



**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల పరిధిలోని వెల్వర్తి గ్రామానికి చెందిన గుండు కృష్ణ అనారోగ్యంతో మరణించారు. చాలా నిరుపేద కుటుంబం అని తెలుసుకొని ఏజెఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగారెడ్డి ఆ కుటుంబానికి రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## శోభనాద్రిపురం గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పరమేష్



**ప్రజాపక్షం/ రామన్నపేట:** మండలంలోని శోభనాద్రిపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామశాఖ అధ్యక్షునిగా ఏటెల్లి పరమేష్‌ను ఆదివారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి నియమించారు. కార్యక్రమంలో పున్నా జగన్మోహన్, మేడి రవిచంద్ర, పిట్ట రాంరెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ జమీరొద్దిన్, బత్తుల నవీన్, దేవేందర్, సాయి పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం

**ప్రజాపక్షం/అర్వపల్లి :** కుంచమర్తి గ్రామానికి చెందిన తమ చిన్ననాటి మిత్రురాలు అల్లుబెల్లి అరుణ భర్త అలుగుబెల్లి జాన్‌రెడ్డి ఇటీవల మృతి చెందారు. 1994వ సంవత్సరం 7వ తరగతి విద్యార్థులు కలిసి ఆమెకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. అనంతరం అరుణకు రూ.10వేలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గోళ్ళ మంగమ్మ, మునివర్నా బేగం, గోళ్ళ లింగమ్మశ్రీరంగం, గీత, నరసింహారావు, ఏర్పుల రమేష్, కొల్లూరి వీరయ్య, నల్లమాద సైదులు, గుండగాని శ్రీను, మర్రి వెంకన్నలు ఉన్నారు.



# సొంత నిధులతో బీటీ రోడ్డు ప్యాచ్ వర్క్ పనులు



**ప్రజాపక్షం/తుర్కపల్లి** : యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలంలోని చిన్నలక్ష్మాపూర్ గ్రామానికి వెళ్లే రోడ్డు పూర్తిగా దెబ్బతిని గ్రామ ప్రజలు, ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఇటీవల నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ కోమటిరెడ్డి సంతోష భాస్కర్ రెడ్డి తమ స్వంత నిధులు వెచ్చించి, మాదాపూర్ గ్రామం నుండి చిన్న లక్ష్మాపూర్ వరకు సుమారు 2 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డులో ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతలు పూడ్చి, ప్యాచ్ వర్క్ చేయించారు. ఏదైనా అత్యవసర సమయాల్లో రోడ్డు వెంట ప్రయాణం ప్రమాదకరంగా మారిందని, పొట్టిమర్రి తండా, చిన్నలక్ష్మాపూర్ గ్రామ ప్రజల సౌకర్యార్థం బీటీ రోడ్డుపై గుంతలు పూడ్చడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పార్వతి చిన్న నాయక్, నూతన పాలకవర్గం, వార్డు మెంబర్లు గ్రామయువకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మౌలిక వసతులు, కోతుల, కుక్కల నివారణకు చర్యలు



**ప్రజాపక్షం/సంస్థాన్ నారాయణపురం** : మండల కేంద్రంలోని హాస్పటల్ రోడ్డులో సాగర్ వాటర్ పైప్ లైన్ గత రెండు సంవత్సరాలుగా పగిలిపోయి నీరు వృధాగా పోవడంతో పరిశీలించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి స్పందించి వార్డు మెంబర్లతో కలిసి లీకేజ్ పైపుల పనులను చేయించారు. అదే విధంగా గ్రామపంచాయతీలో కోతులు, కుక్కల బెడద నుండి ప్రజలను కాపాడేందుకు చర్చించిన సర్పంచ్ రెండు మూడు రోజులలో నివారించేందుకు చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పల్లె మల్లారెడ్డి, వార్డు సభ్యులు పందుల యాదగిరి, సూరపల్లి వెంకటేశం, మందుగుల బాలకృష్ణ, మహమ్మద్ అలీమా, పట్నం బాలకృష్ణ, సింగపంగా ప్రశాంతి రమేష్, సింగం బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి మన్‌కీ బాత్ వీక్షణ



**ప్రజాపక్షం/ రామన్నపేట:** ప్రధానమంత్రి నరేంద్ర మోడి మన్‌కి బాత్ 129వ కార్యక్రమాన్ని ఆదివారం మండలంలోని మునిపంపుల బోటిమీదిగూడెంలో బీజేపీ గ్రామశాఖ అధ్యక్షుడు తెలకలపల్లి గిరి ఆధ్వర్యంలో వీక్షించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా బీజేపీ సీనియర్ నాయకులు, మాజీ ఎంపీటీసీ కన్నెకంటి వెంకటేశ్వరాచారి పాల్గొని మాట్లాడుతూ నరేంద్రమోడి ప్రభుత్వం బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికై పాటుపడుతుందని, నిరంతరం అట్టడుగు వర్గాల వారికి న్యాయం చేకూరే విధంగా అనేకమైన సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థాయిలో భారత్ నిలిచిందన్నారు. కార్యక్రమంలో వార్డు మెంబర్, బీజేపీ సీనియర్ నాయకులు యాదాసు లక్ష్మణ్, దోగిపర్తి భాస్కర్, ఏలూరి రవి, చొల్లేటి చంద్రశేఖరాచారి, గుండాల అంజయ్య, శుభకోటి శశి, కృష్ణమాచారి, కర్నాటి నరేష్, పెద్ద భిక్షం, మామిండ్ల కృష్ణ, హరినాద్, ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవులకు ప్రేమ విందు

**ప్రజాపక్షం/వలిగొండ** : వలిగొండ మండల కేంద్రంలో క్రైస్తవులకు ప్రేమ విందు కార్యక్రమం దేవిశ్రీ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ డైరెక్టర్ కృష్ణమూర్తి, మండల తహాసిల్దార్ దశరథ, రెవెన్యూ సిబ్బంది, చర్చి పాస్టర్లు క్రైస్తవ సోదరులు ఇతరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.






## విద్యార్థులను పుస్తక ప్రదర్శనకు తీసుకెళ్లిన సర్పంచ్

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : నేటి కాలంలో విద్యార్థులు సెల్ ఫోన్లు ఎక్కువగా వాడుతున్నారని, విద్యార్థులను పుస్తకాలవైపు వారి ఆలోచనలను మల్లింపచేయాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌లో జరిగే 38వ పుస్తక ప్రదర్శనకు తీసుకెళ్లడం జరిగిందని దత్తాయపల్లి గ్రామ యువ సర్పంచ్ జెరిపోతుల కరుణాకర్ తెలిపారు. చలో హైదరాబాద్ పుస్తక ప్రదర్శనలో భాగంగా తుర్కపల్లి మండలంలోని దత్తాయపల్లి జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాల 40 మంది విద్యార్థినీ, విద్యార్థులను తీసుకెళ్లి వారి విజ్ఞానానికి దోహదపడే అంశాలను తెలుపాలనేది తమ ఉదేశ్యం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామఉపసర్పంచ్ జిట్టా బాలకృష్ణయాదవ్, ధ్యానబోయిన నవీన్, వార్డు మెంబర్లు కొడాలి పావని, ద్యానబోయిన రాణి పోషయ్య, నాయకులు దేవరుప్పల మల్లేష్, ఎరుకల వెంకటేష్, కారోబార్ స్వామి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ శివానంద్‌కు సన్మానం



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** భువనగిరి, వలిగొండ మండలాల్లో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు ఆర్ అండ్ బి సినీమాటోగ్రఫీ మాత్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానం కార్యక్రమం నిర్వహించారు. భువనగిరి మండలంలో కునూరు గ్రామ సర్పంచ్ నూతనంగా ఎన్నికైన పాశం శివానంద్‌ను రాష్ట్ర ఆర్ అండ్ బీ, సినీమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా సన్మానం చేశారు. జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## ఉపాధిని కొల్లగొట్టే కుట్ర బిజెపిది



**ప్రజాపక్షం/మోతె :** పేదలకు ఉపాధి లేకుండా బిజెపి ప్రభుత్వం కుట్ర పన్నుతున్నదని రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ కోఆర్డినేటర్ ముదిరెడ్డి మధుసూదన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని సిరికొండ గ్రామంలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలకు నిరసనగా గాంధీ విగ్రహం చౌరస్తా వద్ద సుమారు గంటకు పైగా నిరసన తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పేదరికాన్ని రూపుమాపే లక్ష్యంతో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం అమలు చేయడం జరిగిందని తెలిపారు. నేడు బిజెపి ప్రభుత్వం పేర్లు మార్చి పేదల జీవన విధానంపై దెబ్బకొడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వీరస్వామి, కృష్ణయ్య, వెంకన్న, రాములు, రంగయ్య పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్‌ను కలిసిన సంకినేని



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** త్రిపుర రాష్ట్ర గవర్నర్ నల్లు ఇంద్రసేనా రెడ్డిని లోక్‌భవన్ అగర్తలలో బిజెపి రాష్ట్ర నాయకులు, మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వర్లు ఆదివారం కుటుంబ సభ్యులతో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గవర్నర్‌ను బొకెలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు.



## గుండు రామాంజీగౌడ్‌కి ఘన సన్మానం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండలంలోని రాయినిగూడెం గ్రామంలో ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైన గుండు రామాంజీగౌడ్‌ని పంచాయతీ ఆవరణలో 1992లో 10వ తరగతి బ్యాచ్ ఓల్డ్ స్టూడెంట్స్ ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ రామాంజీగౌడ్ గ్రామ అభివృద్ధిలో కీలకపాత్ర పోషించాలని కోరారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అంతయ్య, అందె సత్యం, కుక్కడపు గురవయ్య, మేకల సత్యనారాయణ, కడప భాస్కర్, ముస్తఫా, సతీష్, వీరబాబు, సునిత, పద్మ, ధనలక్ష్మి, నాగమణి, ఆదిలక్ష్మి, నిర్మల, శారద, మంగమ్మ, నర్సయ్య పాల్గొన్నారు.

## సొంత ఖర్చులతో రోడ్డు మరమ్మత్తులు



**ప్రజాపక్షం/మునుగోడు:** మండలంలోని పలివెల గ్రామంలో 3వ వార్డు గ్రామ పరిధిలో గత 25 సంవత్సరాలు నుండి రోడ్డు రాకపోకలు బంద్ కాగా వార్డ్ నెంబర్ ఆనగంటి కృష్ణకు వార్డు ప్రజలు రోడ్డు సమస్యను దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి తమ సొంత ఖర్చులతో జెసిబి తో రోడ్డు మరమ్మతులు చేయించారు. సమస్యను చెప్పిన వెంటనే పరిష్కారం చేసిన వార్డ్ మెంబర్ ఆనగంటి కృష్ణకు అవార్డు ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకుపల్లి వెంకన్న,ఉప సర్పంచ్ సునీత,సైదులు వార్డ్ సభ్యులు కొండూరి మాధవి మల్లికార్జున్,గోస్కొండ మల్లేష్,నాయకులు దాడి జితేందర్ రెడ్డి,సొల్లేటి నరసింహ చారి,పులిపాటి బిక్షం,దాడి రాజేందర్,మాధగోని శేఖర్,మార్త సత్తిరెడ్డి,గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## విషాదం వేళ వీరేశం అండగా

**ప్రజాపక్షం/నకిరేకల్ :** పట్టణానికి చెందిన నిరుపేద తాటికొండ శ్రీనుచారి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం వెంటనే వారి నివాసానికి చేరుకుని మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విషాదంలో ఉన్న కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన ఆయన,పార్థివ దేహాన్ని స్వయంగా బయటకు తీసుకువచ్చి కుటుంబానికి ఆయన అండగా నిలిచారు. ఎమ్మెల్యే మానవత్వాన్నికి సోషల్ మీడియాలో ప్రశంసలు కురిపించారు.



# తెలుగు సాహిత్యానికి అరుదైన ఆస్తి గింజల నర్సింహారెడ్డి

**ప్రజాపక్షం/నకిరేకల్ :** ఆరుదశాబ్దాలుగా నిరంతర కవితా ప్రయాణంతో తెలుగు సాహిత్యానికి విశిష్ట సేవలందించిన గింజల నర్సింహారెడ్డి తెలుగు ప్రౌఢ కవిత్వానికి ప్రతీకగా నిలిచారని తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ నామోజు బాలాచారి అన్నారు.ఆదివారం నకిరేకల్ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోతెలంగాణ సాహిత్య అకాడమీ, ఉనికి సాంస్కృతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో గింజల నర్సింహారెడ్డి ఒకరోజు సాహిత్య సమాలోచన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు వచన కవిత్వంతో పాటు ప్రౌఢ ఛందోపద్య కవిత్వాన్ని సృజించిన అరుదైన కవిగా గింజల నర్సింహారెడ్డి తెలుగు సాహిత్యంలో చిరస్థాయిగా నిలిచిపోతారని అన్నారు. నల్లగొండ జిల్లా సారస్వత వారసత్వాన్ని ఆయన రచనలు నిలబెట్టాయని పేర్కొన్నారు. కార్యక్రమానికి కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బెల్లి యాదయ్య అధ్యక్షత వహించారు. నాలుగు సెషన్లుగా సాగిన ఈ సాహిత్య సమాలోచనలో పలువురు వక్తలు, పరిశోధకులు గింజల నర్సింహారెడ్డి సాహిత్యంపై పత్రాలు సమర్పించారు ఈకార్యక్రమంలో పూజర్ల శంభయ్య,కందాళ పాపిరెడ్డి,డాక్టర్ సంగనభట్ల నర్సయ్య, కదిరె కృష్ణ,డాక్టర్ పగడాల నాగేందర్,చిక్కు చంద్రమౌళి,నంద్యాల హరీందర్,పూజర్ల ఉత్తర,ఎం. వెంకట్,కడియం సోమయ్య, డాక్టర్ హసేన,కుకుడాల గోవర్ధన్,రాంరెడ్డి,అంబటి వెంకన్న,డాక్టర్ సాగర్ల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.





# నకిరేకల్-కడపర్తి రోడ్డు పనులు వెంటనే ప్రారంభించాలి



**మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య డిమాండ్**

**ప్రజాపక్షం/నకిరేకల్:** నకిరేకల్ నుంచి కడపర్తి వరకు రోడ్డు పనులను వెంటనే ప్రారంభించి ప్రజల సమస్యలను పరిష్కరించాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం నకిరేకల్ పట్టణంలోని కడపర్తి రోడ్డులో ఇంటింటికి తిరుగుతూ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కడపర్తి రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి 24 నెలలు పూర్తయినా ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదని విమర్శించారు. రోడ్డు పూర్తికాకపోవడంతో స్థానిక ప్రజలు దుమ్ము,ధూళితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటూ అనారోగ్యానికిగురవుతున్నారని తెలిపారు. ఎమ్మెల్యేకు, ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా వెంటనే రోడ్డు పనులు ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలోమాజీమున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, పల్లె విజయ్,నాయకులు సదానందం,రావిరాల మల్లయ్య, శ్రీనివాస్ రెడ్డి, దైద పరమేష్,గుర్రం గణేష్,రాచకొండ వెంకన్న పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి బిఎల్ఆర్ – వెంకటేష్‌గౌడ్

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** బడుగు, బలహీనవర్గాల ఆశాకిరణం, రైతు బాంధవుడు ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అని జిల్లా కాంగ్రెస్ పార్టీ స్టార్ క్యాంపెయిన్ ఛైర్మన్ పోలగాని వెంకటేష్‌గౌడ్ అన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గం ఆలగడప నుంచి చిన్న క్యాంపు, జాల్వాయితండా, రాయినిపాలెం వరకు అస్తవ్యస్తమైన రోడ్డు, నీరు నిలిచి ప్రజల రాకపోకలకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి రోడ్డు మరమ్మతు పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యలే ఎజెండాగా ఎంచుకోని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాకునూరి బసవయ్యగౌడ్, సీనియర్ నాయకులు రాగిరెడ్డి జగ్గారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, గ్రామ పెద్దలు ఉన్నారు.



# గోపాల మిత్ర సేవలతో మేకల ప్రాణాలు రక్షితం

**ప్రజాపక్షం/నకిరేకల్ (కట్టంగూరు):** కట్టంగురు మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో మేకల పెంపకం దారులైన మేడి శంకర్,మేడి శ్రీనివాస్‌ల మేకలు మేతకు వెళ్లిన సమయంలో మార్గమధ్యంలో విషాహారం తిని మూడు మేకలు,ఒక మేకపోతు ప్రమాదానికి గురైన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది.గోపాల మిత్రుడు చేరుకు శ్రీనివాస్‌కు ఫోన్లో సమాచారం అందించారు.వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని డాక్టర్ రవి సలహా మేరకు ప్రథమ చికిత్స అందించారు. దీంతో సుమారు లక్ష రూపాయల విలువ గల మూగజీవాలు ప్రాణాపాయం నుంచి బయటపడ్డాయి. ఈ సందర్భంగా రైతులు గోపాల మిత్ర సేవలను పలువురు ప్రశంసించారు.



## ప్రైవేట్ ఆసుపత్రుల్లో సౌకర్యాలు కరువు

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ధనార్జనే ధ్యేయంగా పట్టణంలోని కొన్ని ప్రైవేట్ ఆసుపత్రులు వేలకు వేలు ఫీజు తీసుకుంటూ కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యాయని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ విచారణ వ్యక్తం చేశారు. ఆదివారం ఆయన స్థానికంగా మాట్లాడుతూ జిల్లా వైద్య శాఖ అధికారులు అనుమతులు లేని ఆసుపత్రులను సీజ్ చేస్తున్నారే కాని వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్న ఆసుపత్రులను ఎందుకు సీజ్ చేయరని అన్నారు. ఆసుపత్రుల్లో కనీస సౌకర్యాలు కల్పించడంలో విఫలమయ్యారని అన్నారు. సామాన్యుడు ఏదైనా ఇబ్బంది ఉండి ఆసుపత్రికి వెళ్తే అతని జేబులు ఖాళీ చేస్తున్నాయని అన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పర్సంటేజీలకు, ప్యాకేజీలకు ఆసుపత్రులు నడిపిస్తున్నారని విచారం వ్యక్తం చేశారు.

### కనీస సౌకర్యాలు లేకపోవడం బాధాకరం

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** ఆపదలో ఉండి వైద్యం కోసం ప్రైవేట్ ఆసుపత్రులకు వస్తే కనీస సౌకర్యాలు లేకపోవడం, తాగడానికి నీరు లేకపోవడం బాధాకరమని బంజారా ఉద్యోగుల సంఘం తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరద్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ప్రాణాలు నిలబెట్టుకునేందుకు ఆసుపత్రులకు వస్తే ఉన్న ప్రాణాలు పోవడం రోగులను ఆందోళనకు గురి చేస్తుందని చెప్పారు. కనీస సౌకర్యాలు కల్పించని ఆసుపత్రిని రద్దు చేయడంతోపాటు నిర్వాహకులపై హత్యానేరం కింద కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గోపినాయక్, సైదానాయక్, మక్లానాయక్, శ్రీనునాయక్, జమ్లానాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ముత్రాశయ రాళ్ల శస్త్ర చికిత్స విజయవంతం



**ప్రజాపక్షం/దేవరకొండ;** మల్లేపల్లి మండలం బుడ్డోనితండాకు చెందిన వెంకటమ్మ అనే మహిళ మూత్రాశయ నొప్పితో బాధపడుతూ దేవరకొండ పట్టణంలోని సంజీవని మల్టీ స్పెషాలిటి హాస్పిటల్‌లో చేరారు. వైద్య పరీక్షల అనంతరం ఆమెకు మూత్రాశయంలో రాళ్లు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో హాస్పిటల్ వైద్యులు తక్షణమే చికిత్సకు చర్యలు చేపట్టారు. డా. కృష్ణ పర్యవేక్షణలో యూరినల్ బ్లాడర్‌కు సంబంధించిన శస్త్ర చికిత్సను విజయవంతంగా నిర్వహించి, మూత్రాశయంలో రాళ్లను సురక్షితంగా తొలగించారు. శస్త్ర చికిత్స అనంతరం రోగి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉండడంతో కోలుకున్నట్లు వైద్యులు తెలిపరు. ఆధునిక వైద్య సదుపాయాలతో, అనుభవజ్ఞులైన వైద్యుల బృందంతో ఈ శస్త్ర చికిత్స విజయవంతంగా పూర్తయిందని హాస్పిటల్ యాజమాన్యం తెలిపారు. ఈచికిత్సలో డా. కృష్ణతో పాటు డా. జవహర్, డా. సుదర్శన్, డా. రమేష్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పద్మశాలి  సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాపక్షం/నకిరేకల్ :** నకిరేకల్ పట్టణంలోని పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ముద్రించిన 2026 క్యాలెండర్ ను ఆదివారం ఆ సంఘం కార్యాలయంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆవిష్కరించారు.కొత్త సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆకాంక్షించారు.శుభాకాంక్షలు తెలియజేశారు. నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్ నాయకులు మురారిశెట్టికృష్ణమూర్తి ,పన్నాల రాఘవరెడ్డి,కౌన్సిలర్స్ గాజుల సుకన్య,రాచకొండ సునీల్,యాసారపు వెంకన్న,మట్టిపల్లి వీరు,లింగాల వెంకన్న,కొండ వెంకన్న గౌడ్,పద్మశాలి సంఘంనాయకులు రావిరాల మల్లయ్య, చిలుకూరి లక్ష్మీనరసయ్య,సాముల గౌరయ్య పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ వేడుకలను ఆదివారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మా రెడ్డిల సమక్షంలో సీనియర్ నాయకులు చిరుమర్రి కృష్ణయ్య పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కెతావత్ శంకర్‌నాయక్‌లు మాట్లాడుతూ దేశాభివృద్ధికి, ప్రజాస్వామ్య పరిరక్షణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పగిడి రామలింగయ్యయాదవ్, స్కైలాబ్‌నాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, గాయం ఉపేందర్‌రెడ్డి, తలకొప్పుల సైదులు, బసవయ్యగౌడ్, జానకిరాం రెడ్డి, పి.వెంకటేష్‌గౌడ్, ఇజ్రాయిల్, ఎండి.ఆరిఫ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చింతలపాలెం :** మండల కేంద్రంలో భారత జాతీయ కాంగ్రెస్ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నరాల కొండారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ నందిరెడ్డి ఇంద్రారెడ్డిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు లకావత్ సైదులు, కరణం హనుమయ్య, మలావత్ సౌమ్య, రాములు నాయక్, సకినాల తిరుపతిరావు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** భారత జాతీయ కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మాజీ మంత్రి, స్వర్గీయ రాంరెడ్డి దామోదర్ రెడ్డి నివాసంలో మండల పార్టీ అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ పార్జీ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పెండెం రామ్మూర్తి, కొండ రాజు, గంగరాజు యాదవ్, మాచర్ల అనిల్, ఎల్లబోయిన శ్రీకాంత్ నాయుడు, ఎనగందుల సంజీవ, ముత్యాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చండూరుః** చండూరు మండల ,మున్సిపాలిటీలో కాంగ్రేస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను పార్టీ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు అనంత చంద్రశేఖర్ గౌడ్, మండల కాంగ్రేస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో



మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ దోటి సుజాతవెంకటేశ యాదవ్, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు కోడి శ్రీనివాసులు , పల్లవి, రాంమూర్తి, పన్నాల లింగయ్య, శేఖర్ , ఇరిగి వెంకటేశం , కడారి లక్ష్మణ్ , ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/అర్వపల్లి :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతోపాటు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా పార్టీ జెండాను ఆవిష్కరించారు. మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపాక సత్యం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తిరుమల అనురాధ కిషన్, తుంగతుర్తి నియోజక వర్గం బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శ్రీయోగానంద లక్ష్మి నృసింహ స్వామి ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/ రామన్నపేట:** కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ వేడుకలను పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ జమీరొద్దిన్ ఆద్వర్యంలో ఆదివారం పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి రాజీవ్‌గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధి మేడి రవిచంద్ర, రామన్నపేట సర్పంచ్ గరికె సత్యనారాయణ, పున్నా జగన్, వనం చంద్రశేఖర్, గుత్తా నర్సిరెడ్డి, మహమ్మద్ నాసర్, పిట్టా వెంకట్‌రెడ్డి, సాల్వర్ అశోక్, ఎండి.అక్రమ్, కొత్తపల్లి అబ్రహం పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం ఎదుట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డి జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ బ్లాక్ మండల అధ్యక్షులు పైడిమర్రి రంగనాథ్, గరిడేపల్లి సర్పంచ్ మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్యపాల్గొన్నారు.



**ప్రజాపక్షం/కోదాడ:** కాంగ్రెస్ పార్టీకి ఘనమైన చరిత్ర గల పార్టీ అని, కాంగ్రెస్ పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యమని పిసిసి డెలిగెట్ చింతకుంట్ల లక్ష్మినారాయణరెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ వంగవీటి రామారావు లు అన్నారు. ఆదివారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ 141 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ జెండాను ఎగురవేసి మాట్లాడారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు తూనం కృష్ణ, పత్తిపాక జనార్ధన్, బాబా, సుందరి వెంకటేశ్వర్లు, చంద్రశేఖర్‌రెడ్డి, గద్దె రఘు, రణబోతు సత్యనారాయణరెడ్డి, వీరబాబు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సర్పంచ్ గద్వాల ఉపేందర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.



**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి;** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలోని చౌరస్తాలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసిలు, మాజీ ఎంపిటిసిలు, నూతన సర్పంచ్‌లు, ఉప సర్పంచ్‌లు, వార్డు సభ్యులు, యువజన, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మునుగోడు:** కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిగారి ఆదేశాల మేరకు ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీమనపల్లి సైదులు పార్టీ జెండాను ఆవిష్కరించారు.ఈకార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్ రెడ్డి,యువజన కాంగ్రెస్ మాజీ జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జితేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ 140వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్ పార్టీ జెండాను ఆవిష్కరణ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ ఎన్నికలలో గెలుపొందిన నూతన ఎన్నికైన సర్పంచ్‌లు,ఇండిపెండెంట్ సర్పంచ్‌లుఉపసర్పంచ్‌లకు,వార్డు మెంబెర్స్ లకు శాలువాలతో సన్మానించారు.



**ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం):** కాంగ్రెస్ పార్టీ అవతరణ దినోత్సవం ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జెండా ఎగరవేసి ఘనంగా నిర్వహించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శి ముద్దసాని సిద్ధులు గౌడ్, మండల సర్పంచ్‌ల పోరం అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/చివ్వెంల :** కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంతోపాటు మండలంలోని పలు గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గాయం చంద్రశేఖర్ రెడ్డి, నంద్యాల సోమిరెడ్డి, వెన్న మధుకర్ రెడ్డి, నంద్యాల నరేష్ రెడ్డి, అమరగాని అబ్బులు గౌడ్, సగరపు ప్రసాద్, చత్రునాయక్, సమీర్, జాఫర్, నర్సిరెడ్డి, సర్పంచులు, వార్డుసభ్యులు, అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/డిండి;** భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం డిండి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ జెండాను మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్‌రావు ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ నాయకుల, యువజన కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ రామంజీగౌడ్‌కు ఘన సన్మానం

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** మండల పరిధిలోని రాయినిగూడెం గ్రామ పంచాయతీ నూతన సర్పంచ్‌గా గుండు రామాంజీగౌడ్‌ను కీతవారిగూడెం కాంగ్రెస్ మాజీ ఎంపిటిసి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు షేక్ చాంద్‌మియా, ఉప సర్పంచ్ చిత్తలూరి వీరస్వామి, వార్డు మెంబర్లను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రామాంజీగౌడ్ మాట్లాడుతూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కీతవారిగూడెం వార్డు మెంబర్లు ముత్తినేని హరిబాబు, షేక్ సఫియామీరా, బండారు అంజయ్య, బండారు సైదులు, గూడెపు వెంకటేశ్వర్లు, పూలమ్మ సైదులు, నాయకులు పాల్గొన్నారు.



## బొమ్మకల్ సర్పంచ్‌కి ఘనసన్మానం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి** : మండలంలోని బొమ్మకల్లు గ్రామపంచాయతీ సర్పంచ్ బొమ్మకంటి కల్పన కిరణ్ దంపతులను ఆదివారం వారి స్వగృ హంలో శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

## సీత్యా తండా సర్పంచ్‌కి ఘన సన్మానం



**ప్రజాపక్షం/మాడుగులపల్లి:** మండలంలోని సీత్యా తండా గ్రామ సర్పంచ్ ఉమారాణి వెంకన్నకు ఆదివారం గ్రామస్తులు వారి కుటుంబ సభ్యులు ఘనంగా సన్మానం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ ఉమారాణి మా ట్లాడుతూ గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధికి పాటుపడతానని గ్రామ ప్రజల సమక్షంలో తెలియజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నిమ్మల నవీన్ రెడ్డి, పిఎసిఎస్ వేమనపల్లి మాజీ చైర్మన్ చేరిపోతుల రాములు గౌడ్ పాల్గొన్నారు.

## మర్రిగూడెం ముంపు గ్రామంలో అభివృద్ధి పనులు



**ప్రజాపక్షం/మర్రిగూడ:** మండలములోని శివన్న గూడెం బ్యాలెన్స్ రిజర్వాయర్ లో ముంపు గ్రామమైన రామ్ రెడ్డి పల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని చర్లగూడెం ఆవాసంలో ప్రజల అభ్యర్థన మేరకు గ్రామ సర్పంచి లప్పంగి నరసింహ ఆదివారం వీధిలైట్లు,గుంతల మయమైన రోడ్లలో టిప్పర్లతో మట్టి పోయించి చదును చేయించారు.ముంపు గ్రామానికి కనీస వసతులు కల్పించిన సర్పంచికి ఆవాస గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

# రాజకీయాలకతీతంగా మధిర పట్టణాభివృద్ధి



**ప్రజాపక్షం/మధిర** : స్వాతంత్ర పోరాటం నుంచి నేటి వరకు గొప్ప చరిత్ర కలిగిన పట్టణం మధిర అని, రాజకీయాలకతీ తంగా మధిర పట్టణాభివృద్ధి చేసి చూపిస్తానని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క అన్నారు. ఆదివారం మధి రలో పర్యటించిన భట్టి ముందుగా స్థానిక మున్సిపల్ కార్యా లయం నందు రూ.3కోట్లతో మున్సిపల్ నూతన భవన నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం కార్యాలయం ఆవరణంలో జరిగిన సభలో వారు మాట్లా డుతూ మధిర సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలి పారు. మధిర పట్టణం శరవేగంగా అభివృద్ధి జరుగుతోందని, పట్టణాభివృద్ధికి అనుగుణంగా రోడ్ల విస్తరణ పనులతో పాటు డ్రైనేజి నీరు బయటకు రాకుండా అండర్ డ్రైనేజి నిర్మాణ పనులు వేగంగా చేపడుతున్నట్లు తెలిపారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజి నిర్మాణ పనుల్లో నాణ్యత లేకపోతే ఎట్టి పరిస్థితుల్లో ఉపే క్షించేది లేదని, సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు ఉంటాయని ఆయన తెలిపారు. అండర్ డ్రైనేజి పనుల్లో ఎటువంటి లోపాలు లేకుండా ఉన్నతస్థాయి అధికారుల పర్య వేక్షణలో పనులు పూర్తి చేసేందుకు ఆదేశించామన్నారు. అదే విధంగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఇందిరమ్మ ఇళ్లు నిర్మి స్తున్నట్లే మధిర పట్టణంలోని పేదలు నివసించడానికి జిప్లస్ టు టవర్స్‌తో హౌసింగ్ కాలనీ నిర్మించనున్నట్లు, త్వరలోనే ఈ కార్యక్రమానికి భూమి పూజ చేస్తామని డిప్యూటీ సిఎం వివరిం చారు. నూతన కోర్టు భవన పనుల శరవేగంగా సాగుతున్నా యని అన్నారు. మధిర పరిసర ప్రాంతాల్లోని రైతులు వారి ఉత్పత్తులను మధిర పట్టణంలో అమ్ముకునేందుకు మధిర పట్టణ వాసులకు తాజా కూరగాయలు అందుబాటులోకి తెచ్చేందుకు రైతు బజార్ ఏర్పాటు చేశానని తెలిపారు.

## సర్పంచ్ శ్రీనివాసులకు సన్మానం



**ప్రజాపక్షం/చండూరు:** ఇటీవల జరిగిన గ్రామ పంచాయితీ ఎన్నికల్లో దుబ్బకాల్వ సర్పంచ్‌గా గెలుపొందిన కొండ శ్రీనివా సులును ఆదివారం తాస్కానిగూడెంకు చెం దిన యాదవ సంఘం జిల్లా నాయకులు అబ్బ నబోయిన అంజయ్య యాదవ్ శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో అబ్బనబోయిన సత్తయ్య, అబ్బనబోయిన వెంకన్న, శ్రీశైలం, వెంకన్న పాల్గొన్నారు.

## మంత్రిని సన్మానించిన బీబీనగర్ సర్పంచ్



ప్రజాపక్షం/బీబీనగర్ : తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాల మరియు సినిమా ఆటోగ్రఫీ శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భువనగిరి పార్లమెంట్ సభ్యులు శ్యామల కిరణ్ కుమార్ రెడ్డిలను ఆదివారం వలిగొండ మండలానికి వచ్చిన సందర్భంగా బీబీనగర్ గ్రామ సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్ కలిసి శాలువాతో సన్మానించారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగాల్ రెడ్డి, గోలి నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పైల్ల మల్లారెడ్డిని కలిసిన చిన్ననాటి మిత్రులు



**ప్రజాపక్షం/వలిగొండ** : ఎన్ని ఏళ్ళైనా చెరిగి పోని బంధం స్నేహితుల అనుబంధమే అనడా నికి ఇదే నిదర్శనం. ఆదివారం వలిగొండ నుండి కాటేపల్లి రోడ్డు ప్రారంభించేందుకు వచ్చిన ఎన్ఆర్ఐ పైల్ల మల్లారెడ్డి తనతో పాటు పదవ తరగతి చదివిన మిత్రులు వలిగొండకు చెందిన పబ్బు లక్ష్మయ్య, జింకల దానయ్య సొంత గ్రామమైన సుంకిశాలలో కలిసి తమ పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/వలిగొండ** : యాదాద్రి భువన గిరి జిల్లా వలిగొండ మండలం అరూర్ గ్రామంలో వెలిమినేటి శంకరయ్య శనివారం గుండె పోటుతో మరణించగా ఆయన కుటుం బానికి ధర్యం చెప్పి ఆర్థిక సహాయంగా రూ.5000 డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు వాకిటి ఆనంత రెడ్డి అందజేశారు. దీంట్లో భాగంగా గ్రామ సర్పంచ్ సుక్క ముత్యాలు, ఉప సర్పంచ్ గోడేట్టి సత్యం యాదవ్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బుర్ర నర్సింహా, వార్డ్ మెంబెర్లు వేముల అనిల్, బాసాని శ్రీను, పులగలా మత్స్య గిరి, రేఖ మచ్చగిరి పాల్గొన్నారు.

# నిర్లక్ష్యానికి మూల్యం ఆరు నెలల పసి ప్రాణం..!

**-పాప మృతికి ఇంజెక్షన్లే కారణమని అనుమానం..?**
**-జూలూరుపాడు పోలీసులను ఆశ్రయించిన బేబి తండ్రి**



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** వైద్యులు చేసిన నిర్లక్ష్యంతో ఓ పసి కందు ఈ ప్రపంచంలో బుడి బుడి అడుగులు వేయ కుండానే తిరిగిరాని లోకాలకు వెళ్ళింది. ఈ ఘటన జూలూరుపాడు మండలంలోని వినోభా నగర్ గ్రామంలో ఆదివారం చోటుచేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం... వినోభానగర్ గ్రామానికి చెందిన వలస ఆదివాసీ సోడి వినోద్ భార్య సోని గత ఆరునెలల క్రితం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని మాతాశిశు కేంద్రంలోని ఆపరేషన్ చేసి పురుడు పోసిన వైద్యులు తొమ్మిది రోజులు వైద్యుల పర్యవేక్షణ అనంతరం బేబి ఆరోగ్యం గానే ఉందని పంపించగా వినోభానగర్ గ్రామంలోని నివాసం వుంటున్నారు. సుమారు 6 నెలల పసి కందు లాస్య కు ఈ నెల 13న ఏఎన్ఎంలు మూడు టీకాలు వెనువెంటనే వేశారని ఇంజక్షన్లు వేసిన రోజు సాయంత్రం నుండి పాపకు తీవ్ర జ్వరం వొచ్చిందని కళ్ళు వాపులు, పాలు తాగకుండా ఇబ్బంది పడుతుంటే కొత్తగూడెం మాత శిశు కేంద్రంలోని వైద్యులవద్దకు వెళ్లగా వైద్యులు మంచి గానే ఉందని చుక్కల మందులు రాసి ఇచ్చారని, ఇంటికి వొచ్చి మందులు వాడుతున్నా బేబి పరిస్థితి తగ్గక పోగా ఆరోగ్యం విషమించిదని పాపను మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం వెళ్ళడానికి చేతిలో పైసలు లేక ఈ నెల 26వ తేదీ ఉదయం సుమారు 11గంటల సమయంలో అంబులెన్సుకి ఫోన్ చేయగా వినోభానగర్ గ్రామానికి అంబులెన్సు వొచ్చిందని పాపను అంబులెన్సు ద్వారా కొత్తగూడెం తీసుకువెళ్లే సమయంలో, వినోభానగర్ గ్రామ ఆశ కార్యకర్త అంబులెన్సు వద్దకు వొచ్చి నాకు తెలియకుండా నీ ఇష్టం వొచ్చినట్టు తీసుకు వెళ్తావా? అంటూ ఆశ కార్యకర్త, ఆమె కొడుకు బేబి తండ్రి వినోద్ పై దాడి చేసి చెప్పుతో కొట్టి బెదిరింపులకు పాల్పడినట్టు తెలిపారు. పాపకు ఏఎన్ఎం ఇంజక్షన్ వేసిన రోజు నుండి కనీసం పాప ఎలా వుంది ఆమె ఆరోగ్యం గురించి పట్టించుకోకుండా, నాపై దాడి చేసారని తెలిపారు.

### బేబి మృతికి ఇంజెక్షన్లే కారణం అనే అనుమానం..?

6నెలల పసి కందుకు ఒకేరోజు వెను వెంటనే మూడు ఇంజెక్షన్లు రెండు కాళ్లకు, ఒకటి చేతికి వేసిన తర్వాత చిన్నారికి తీవ్ర జ్వరం వచ్చిందని. ఈ విషయం వైద్యసిబ్బందికి తెలిపితే సాధారణంగా జ్వరం వస్తుందని, టానిక్ తాగించమని చెప్పారని టానిక్ కోసం స్థానిక ఆశ కార్యకర్త వద్దకు వెళ్లి అడిగితే కనీసం పట్టించుకోలేదని తల్లిదండ్రులు తెలిపారు. బేబి కి ఇంజెక్షన్లు వేసిన రోజు నుండి స్థానిక ఆశ కార్యకర్త కానీ ఏఎన్ఎం లు కనీసం బేబి ఎలా ఉందని చూడలేదని బేబిని మెరుగైన వైద్యం కోసం వెళ్తున్న మాపై దాడి చేయాల్సిన అవసరం ఏముందని బేబి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేసారు. ఆదివారం ఉదయం బేబి ఆరోగ్యం విషమించడంతో కొత్తగూడెం ఆసుపత్రి తీసుకెళ్లగా అక్కడ వైద్యులు బేబి పరిస్థితి విషయమించిందని ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాలని సూచించగా ఖమ్మం ఆసుపత్రికి తీసుకెళ్లగానే బేబీ మృతి చెందిందని బేబి లాస్య మృతికి ఏఎన్ఎంలు ఇంజెక్షన్లు ఇవ్వడం, వైద్యుల నిర్లక్ష్యం వలెనే పాప ఆరోగ్యం క్షీణించి చనిపోయిందని మాకు ఇంజక్షన్ల మీద అనుమానం ఉందని బాధితుడు వినోద్ జూలూరుపాడు పోలీసులను ఆశ్రయించినట్టు తెలిపారు.

### జూలూరుపాడు వైద్యాధికారి వివరణ...

జూలూరుపాడు మండల పరిధిలోని వినోద్ నగర్ గ్రామంలో ఆరు నెలల బేబీ ఇంజక్షన్లు వికటించడం వలనే బేబీ ఆరోగ్య పరిస్థితి క్షీణించి మృతి చెందిందనే అనుమానంతో లాస్య తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించిన విషయమై స్థానిక వైద్యాధికారి వెంకటేశ్వర్లను వివరణ కోరగా ఇంజక్షన్ల వేయడం వల్ల మృతి చెందలేదని బేబి జ్వరం కారణంగా కొత్తగూడెం మాతశిశు కేంద్రంలో బేబీని అడ్మిట్ అయి ఉండాలని వైద్యులు తెలిపారని అయినా బేబీ తల్లిదండ్రులు వినకుండా ఇంటికి వచ్చేసారని బేబీ కి సరైన వైద్యం అందక తల్లిదండ్రుల నిర్లక్ష్యం కారణంగానే బేబీ మృతి చెందిందని వైద్యాధికారి తెలిపారు.

## మున్సిపల్ ఉద్యోగికి శ్రద్ధాంజలి



**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : సూర్యాపేట మున్సిపాలిటిలో పారిశుద్ధ్య విభాగంలో అవు ట్‌సోర్సింగ్ ఉద్యోగిగా పనిచేస్తున్న బండారు మురళి అకాల మరణం పట్ల మున్సిపల్ కమీ షనర్ సంతాపం వ్యక్తం చేశారు. సూర్యాపేట జనరల్ ఆసుపత్రిలో ఉన్న మురళి పార్థివ దేహానికి ఆయన పుష్పాంజలి ఘటించారు. శానిటరి ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ వల్దాస్ దేవేందర్, వల్దాస్ జానీ, జవాన్లు వేణు, ఖమ్రుద్దీన్, మున్సిపల్ యూని యన్ నాయకులు శ్రద్ధాంజలి ఘటించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## గొర్రెలు, మేకలకు నట్టల మందుల పంపిణి

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండలం వెల్మజాల, బురుజుబావి గ్రామాలలో ఆదివారం పశు వైద్య, పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సుమారు 5002 గొర్రెలు, మేకలకు ఉచితంగా నట్టల మందులను పంపిణి చేయడం జరిగింది. ఈసందర్భంగా మండల పశువైద్యాధికారి డా. యాకుబ్ మాట్లాడుతూ రైతులు వారి గొర్రెలు, మేకలకు ఈ నట్టల మందులు వేయించి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కురిమిళ్ల కవిత శ్రీను, వల్లాల రమేష్, ఉప స ర్పంచ్‌లు మహేందర్, బాలరాజు, గోపాల మిత్రలు గోవింద్, శ్రీను, శేఖర్ రైతులు పాల్గొన్నారు.

